

శ్రీ నారా చంద్రబాబునాయుడు
గౌరవ ముఖ్యమంత్రి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# వ్యవసాయ శాఖ

## కర్నూలు జిల్లా



శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
గౌరవ వ్యవసాయ, ఉద్యానవన, పట్టుపరిశ్రమ
మరియు అగ్రిప్రాసెసింగ్ శాఖామాత్యులు

# కలుపు మందును తట్టుకునే ప్రత్తి సాగు చేసినా, విత్తనాలు అమ్మినా కఠిన చర్యలు

- కలుపు మందును తట్టుకునే బి.టి.ప్రత్తి రకం పంట సాగుకు మన దేశంలో ప్రభుత్వ (జి.ఇ.ఎ.సి) అనుమతి లేదు.
- కలుపు మందును తట్టుకునే బి.టి. రకం ప్రత్తి పంట సాగు చేయడం వలన భూమి ఆరోగ్యానికి, పర్యావరణానికి, మనుషులు మరియు పశువుల ఆరోగ్యానికి హానికరం.
- కావున కలుపు మందును తట్టుకునే ప్రత్తి విత్తనాలు ఉత్పత్తి చేసిన మరియు రైతులు పంట పొలాల్లో సాగుచేసినా విత్తన చట్టం 1966, విత్తన నియామావళి 1968, పర్యావరణ రక్షణ చట్టం 1989 ప్రకారం నేరము. కావున అటువంటి వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడును.
- ఈ సంవత్సరం ప్రత్తి విత్తనాలను, ప్రత్తి పంట ఆకు నమూనాలను వ్యవసాయాధికారులు పరీక్షించి, ఆ నమూనాలలో కలుపు మందును తట్టుకునే జన్యువు ఉన్నట్లయితే ఆ వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడును.

❖ కనుక రైతు సోదరులు ఇటువంటి ప్రత్తి విత్తనాలను సాగు చేయకూడదని విజ్ఞప్తి చేస్తున్నాము.

❖ ప్రభుత్వంచే అనుమతి పొందిన లైసెన్స్ గల అధీకృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయవలెను.

❖ విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా సరైన బిల్లు అడిగి తీసుకోవలెను. జిన్నింగు లేదా లూజు ప్రత్తి విత్తనాలను కొనుగోలు చేయరాదు.

❖ బిల్లు నందు కొనుగోలు చేసిన తేదీ, విత్తన రకము, పరిమాణం, లాటు నెంబరు నమోదు చేయించుకొని బిల్లును భద్రపరచుకోవలెను.

❖ విత్తనాలు కొనుగోలు చేసిన పిదప మొలక శాతాన్ని పరీక్షించుకోవలెను.

❖ ఏ డీలరు అయిన గరిష్ట ధర కంటే ఎక్కువ ధరకు విత్తనాలను అమ్ముతున్నట్లయితే సంబంధిత మండల వ్యవసాయాధికారి లేదా సహాయ వ్యవసాయ సంచాలకులు వారికి ఫిర్యాదు చేయాలి.

❖ గ్రామంలో బిల్లు లేకుండా లేదా కలుపు మందును తట్టుకునే బి.టి. ప్రత్తి విత్తనాలు అమ్ముతున్నట్లయితే సంబంధిత మండల వ్యవసాయ అధికారి లేదా జిల్లా వ్యవసాయ శాఖ తనిఖీ బృందంకు ఫిర్యాదు చేయవలెను.

**కనుక రైతు సోదరులు ఇటువంటి ప్రత్తి విత్తనాలను సాగు చేయకుండా ప్రభుత్వానికి సహకరించవలసిందిగా కోరడమైనది.**

**శ్రీమతి యు.ఉమామహేశ్వరమ్మ,**
సంయుక్త వ్యవసాయ సంచాలకులు, కర్నూలు జిల్లా

**శ్రీ ఎస్.సత్యనారాయణ, ఐ.ఎ.ఎస్.**
కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, కర్నూలు జిల్లా.